విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

వీడబ్ల్యూఎస్ఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కంచర్ల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం (వీడబ్ల్యూఎస్ఈఏ)రాష్ట్ర కార్యా లయంలో ఆ సంఘ రాష్ట్ర అధ్య క్షులు గునిపె రాజేష్ అధ్యక్షతన గురువారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై పలు తీర్మానాలు చేశారు. వీడబ్ల్యూఎస్ఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షులుగా ఉన్న కంచర్ల నాగేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షు లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ అజయ్‌కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.సుదర్శన్ రాజు, రాయలసీమ జిల్లాల కో-ఆర్డినేటర్ ఎం.రాజేష్, రాష్ట్ర కోశాధికారి బి.పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న జన్మదినోత్స వారోత్సవాలు' ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా కార్యాల యంలో తూర్పు మహిళా నాయ కురాలు నూరి ఫాతిమా ఆధ్వ ర్యంలో 'జగనన్న జన్మదినోత్సవ వారోత్సవాలు' గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డి, వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవర ప్రసాద్, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, కత్తెర సురేష్, డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం వైస్సార్ సీపీ నాయకులు గోపి నాయుడు సహకారంతో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

జగనన్న ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తెనాలి : మండలంలోని పెదరావూరు జగనన్న కాలనీలో లే అవు ట్లను తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పరిశీలిం చారు. యానోకు పార్వతి అనే లబ్దిదారురాలు నిర్మించుకున్న నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న నేతృ త్వంలో పేదప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రతిపక్ష పార్టీలు ఎలాంటి ప్రచారాలు చేసిన వైసీపీ తమ పనులను తాము నిర్వహిస్తుంద న్నారు. పేదప్రజల పాలిటి దైవంలాగా జగనన్న సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రజలు రాష్ట్ర పురోభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు జాతీయ పెన్షనర్స్ దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : జాతీయ పెన్షనర్స్ దినోత్సవం ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు కొత్తపేట పెన్షనర్స్ కార్యాలయంలో జరుగుతుందని ప్రధానకార్యదర్శి బొమ్మదేవర వెంకటేశ్వరరావు చెప్పారు. గురువారం పెన్షనర్స్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాచిరాజు రామకృష్ణమూర్తి అధ్యక్షత వహిస్తారని 75యేళ్లు నిండిన 193 మంది పెన్షనర్లకు పురస్కారం జరుగుతుందని తెలిపారు. అనంతరం సర్వసభ్య సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని పెన్షనర్స్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలి: సాయికృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయదారులపైన పీడీ యాక్టులు, నార్కోటిక్ డ్రగ్స్ సైకోట్రోపిక్ సబ్స్టేన్స్ (ఎన్‌డీపీఎస్) యాక్టులతో ఉక్కు పాదం మోపాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ కోరారు. వారిని నగర బహిష్కరణ చేసి యువత, విద్యార్థిలోకం మత్తులో చిత్తవకుండా చూడాలని కోరుతూ సాయికృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్య క్షులు షేక్ ఫిరోజ్‌తో కలిసి గుంటూరు తూర్పు డీఎస్పీ కార్యా లయంలో డీఎస్పీ సీతారామయ్యకి ఫిర్యాదు చేసి, గంజాయి వాడకం ఉన్న కొన్ని ప్రాంతాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత ఉపాధ్య క్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిది తప్పెట్ల ప్రదీప్ చంద్, షేక్ షకూర్, ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు పాల్గొన్నారు.

కంఠాస్ సంజీవని హాస్పిటల్‌లో సెమీక్రిస్మస్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సర్వమత సారాంశం ఒక్కటేనని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మ చరణ్ అన్నారు. రామచంద్ర పురం గ్రామ పరిధిలో గల కంఠాస్ సంజీవని సైకియాట్రిక్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడు కల్లో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ లోక రక్షకుడైన యేసు మానవాళి పాపాలు తొలగించేందుకు కన్యక గర్భమున జన్మించి, సమస్త ప్రాణులపై అంతులేని ప్రేమను చూపి కరుణామయుడు అయ్యాడని పేర్కొన్నారు. ఆయన మార్గంలో క్రిస్టియన్లు నడవడంతో పాటు, తోటి ప్రజలకు కరుణ పంచాల న్నారు. ప్రతి ఒక్కరూ క్షమాగుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖఃశాంతులతో ఉంటుందని అన్నారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేద సీడ్స్ తరపున హాస్పిటల్ సిబ్బందికి క్రిస్మస్ కానుకలను అందజేశారు. రోగులకు, స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డాక్టర్ కంఠా జగదీష్, న్యూరో సర్జన్ డాక్టర్ చిట్టెం లక్ష్మణ్, డాక్టర్ శాంత్, తోట రంగారావు, నీలం శివరామకృష్ణ, పుల్లగుర చంద్రశేఖర్, కదరి గణేష్, ఇక్కుర్తి వెంకటేష్, తెలప్రోలు వెంకట్రావు, గాజుల సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల : తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలుగు రైతు పార్లమెంట్ సంఘం అధ్యక్షులు కళ్లెం రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మంచికలపూడి గ్రామంలో గురు వారం అకాల వర్షాల వలన పంట నష్టపోయిన పొలాలను తెలుగుదేశం పార్టీ రైతు నాయకులు పరిశీలించారు. అనంతరం రైతు సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుఫాను వలన వరి, మినుము పంటలు తడిసిపోయి పాడైపోయాయన్నారు. ప్రభుత్వం స్పందించి తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని, మినుములను కొనుగోలు చేయాలన్నారు. రైతులను నష్టపరచకుండా ప్రతి గింజను కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. రైతు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం రైతు వద్ద నుంచి మద్దతుదారులు కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ రైతు కార్యదర్శి పిచ్చిరెడ్డి, బొంతు శివసామిరెడ్డి, టీడీపీ నియోజకవర్గ సమన్వ యకర్త నందం అబద్దయ్య, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత, వాణిజ్య విభాగం కార్యదర్శి గూడూరు వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల అశోక్ యాదవ్, మరిదు శివయ్య, నాగరాజు, కోటేశ్వరరావు, నందిపాటి జోగారావు, వాసిరెడ్డి సుధాకర్, శంకర్, కంచర్ల మోహన్ రావు, తాడిబోయిన ఏడుకొండలు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా నగరాభివృద్ధి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేతృత్వంలో గుంటూరు నగరం శర వేగంగా అభివృద్ధి చెందుతుందని శాసనమండలి సభ్యులు, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. గుంటూరు నగరపాలకసంస్థ పరిధిలోని 24,30,31డివిజన్లకు మాత్రమే కాక చిలకలూరిపేట, నరసరావుపేట వైపు వెళ్ళే వాహన చోదకులకు ప్రధాన రహదారి అయిన ఏటీ అగ్రహారం మెయిన్ రోడ్డు విస్తరణకు సంబంధించి కొత్తగా బీటీ రోడ్డు, సైడు కాలువలు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ తదితర నిర్మాణ పనులకు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరి, మిర్చియార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి అప్పిరెడ్డి గురువారం శంకు స్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో నగరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, దశలవారీగా అభివృద్ధి చేసి గుంటూరు దశదిశ మార్చడమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. ఆర్థిక ఇబ్బందులు వెంటాడినా.. కరోనా మహమ్మారి కలవరపరిచినా.. ముఖ్యమంత్రి జగన్ ఎక్కడా రాజీ పడలేదన్నారు. నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ అభివృద్ధి విష యంలో తెలుగుదేశం నేతలు చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలని, ఓర్వలేకనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఏటీ అగ్రహారం రోడ్డు విస్తరణ అనేది స్థానిక ప్రజల దశాబ్దాల కలగా ఆయన పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన ఈ పని తమ ప్రభు త్వ హయాంలో ప్రారంభం కావడం పట్ల అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ నగరాభివృద్ధిపై గత ప్రభుత్వం అశ్రద్ధ చేసిందని, వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి గుంటూరు నగరం పూర్తి అధ్వాన్నంగా ఉందని విమర్శించారు. ఒక్క రోడ్డు కూడా సరిగా లేక అత్యంత దయనీయంగా మారిందన్నారు. అటు వంటి దుస్థితి నుంచి దశల వారీగా గుంటూరును ప్రగతి బాట పట్టించిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ ప్రగతి పథంలో గుంటూరు పరుగులు పెడుతుందని, నగరంలో ఏవైపు చూసినా ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమం జరు గుతూ కనిపిస్తుందని తెలిపారు. కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో పక్కా ప్రణాళికలు రచించుకుని ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు అడకా పద్మావతి, అచ్చాల వెంకటరెడ్డి, అందుగుల సంతోష్, పార్టీ నేతలు గులాం రసూల్, వెంకటరత్నం, రామలక్ష్మణ్, సింగు నరసింహారావు, సోమి కమల్, కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయులు పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు మహనీయులని కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీసీ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ రాజ కుమారి, డీఆర్ఓ కె.చంద్రశేఖర రావు, జడ్పీ సీఈఓ శ్రీనివాసరెడ్డి, సీపీఓ శేషశ్రీ, డీఈఓ శైలజ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి మధుసూధన రావు, హౌసింగ్ పీడీ సాయినాథ్ కుమార్, డిఎంఅండ్‌హెచ్ఓ డా.సుమయాఖాన్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన అంకురార్పణ చేసి, ప్రత్యేక రాష్ట్రంతోనే తెలుగు జాతి అభివృద్ధి సాధ్యమని నమ్మి అందుకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అన్నారు.

ఏఐటీయూసీ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు : కమ్యూనిస్టుల కంచుకోట కేరళ రాష్ట్రంలోని అలపిలో ఈ నెల 16వ తేది నుంచి జరుగనున్న ఏఐటీయూసీ జాతీయ 42వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు పిలుపునిచ్చారు. గుంటూరు సివిల్ సప్లయిస్ ఆధ్వర్యంలో గురువారం కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు ఏఐటీయూసీ జాతీయ మహాసభలు వేదిక కానుందన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక, రైతాంగ సమస్యలను పరిష్కరించకుండా మీనమేషాలు లెక్కిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక వర్గం పెద్దఎత్తున ఉద్యమానికి సంసిద్ధం చేయ టానికి ఈ మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. యూనియన్ నాయకులు దానం, వినుకొండ డేవిడ్, సురేష్, శ్రీను కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

అసాధారణ త్యాగశీలి పొట్టి శ్రీరాములు: హరి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సమాజం కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన అసమాన, అసాధారణ త్యాగశీలి, ఆదర్శప్రాయుడు పొట్టి శ్రీరాములు అని ఏపీ లాయర్ల ఫోరం కన్వీనర్ అవధానుల హరి కొనియాడారు. స్థానిక అవగా హన సంస్థ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హరి మాట్లా డుతూ ఆంధ్రుల్ని మదరాసీలుగా పిలవటాన్ని జీర్ణిం చుకోలేక ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమాన్ని చేపట్టి ఆత్మార్పణ కావించిన మహనీయులు శ్రీరాములు అని ప్రశంసించారు. గాంధేయ సిద్ధాంతాలు పరమార్ధంగా భావించిన గొప్ప సంఘ సంస్కర్త, నిస్వార్థ ప్రజా సేవకుడు అన్నారు. సీనియర్ ఇంజనీర్ ఘనశ్యా మాచార్యులు మాట్లాడుతూ భారత రాజకీయ పటంలో మార్పులు జరగటానికి, భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడటానికి కారణం పొట్టి శ్రీరాములు బలిదానమేనన్నారు. విద్యావేత్త ఇ.చంద్రయ్య మాట్లా డుతూ పొట్టి శ్రీరాములును ఆంధ్ర రాష్ట్రావతరణ భగీరథులుగా, గాంధేయ సిద్ధాంతానుసరణ మహా రథులుగా చెప్పుకోవచ్చున్నారు. తన ఆత్మార్పణతో ఆనాటి పాలకులకు గుణపాఠం నేర్పిన మహర్షి పొట్టి శ్రీరాములు అని అన్నారు. నివాళులర్పించిన వారిలో కొండా శివరామిరెడ్డి, ఎవికె.సుజాత, పింగళి భాగ్యలక్ష్మీ తదితరులు ఉన్నారు.

శారదాకాలనీకి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు : శారదాకాలనీకి బీఫారం బదులు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని సీపీఐ నగర కార్య దర్శి కోటా మాల్యాద్రి డిమాండ్ చేశారు. గుంటూరు మల్లయ్య లింగంభవన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ శారదకాలనీ బి-ఫారాల బదులు రిజిస్ట్రేషన్ సౌకర్యం త్వరితగతిన ఏర్పాటు చేయాలని, 40యేళ్లుగా నివాసం ఉంటున్న వారికి పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ సాగించిన అనేక పోరాటాల ఫలితంగా వీధి దీపాలు, సైడ్ కాలవలు, పోస్టాఫీస్, పోలీస్ అవుట్ పోస్ట్ తదితరాలు సాధించామన్నారు. కానీ రిజిస్ట్రేషన్ కోసం పోరాటం కొనసాగుతూనే ఉందని చెప్పారు. సీపీఐ ఆధ్వర్యంలో అధికార పార్టీ ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్ దృష్టికి సమస్యను తీసుకుపోగా వారు సమస్య పరిష్కారానికి బాధ్యత తీసుకోవడం శుభపరిణామమని అన్నారు. నగరంలో అనేక యేళ్లుగా నివాసం ఉంటున్న అన్ని ప్రాంతాలను రెగ్యులర్ చేయాలని తద్వారా ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగు తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించాలి

విశాలాంధ్ర-గుంటూరు : భారత రాజ్యాంగ నిర్మాత, పేద, పీడిత, బడుగు, బల హీన వర్గాల ఆశాజ్యోతి, కార్మిక నాయకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నగరపాలక సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని ది ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావును స్థానిక బ్రాడీపేటలోని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో గురువారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా మధుబాబు మాట్లాడుతూ రాజ్యాంగంలో ఎన్నో కార్మిక చట్టాలను పొందు పరచి కార్మికుల, ఉద్యోగులకు ఎన్నో ప్రయోజనాలు చేకూర్చిన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆయన జయంతి, వర్ధంతులను నిర్వహించి ఆయనను స్మరించుకొనేందుకు విగ్రహాన్ని ఏర్పాటు చేయించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ త్వరలో జరగబోయే కౌన్సిల్ సమావేశంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు ప్రతిపాదన పెట్టి చర్చిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగరపాలక సంస్థ కమిటీ కోశాధికారి నాగిపోగు సుమన్, జనరల్ సెక్రెటరీ రాయపూడి కోటిబాబు, బత్తిని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యం ఒక ఉద్యమమని నిరూపించిన 'అరసం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సాహిత్యం ఒక ఉద్యమం అని 'అరసం' నిరూపించిం దని ఇండి యన్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగి కొప్పర్తి రాంబాబు అన్నారు. స్థానిక లాడ్జి సెంటర్‌లోని ఏఎల్ బీఈడీ కళాశాల ప్రాంగ ణంలో ఏర్పాటు చేసిన గుంటూరు 22వ విశాలాంధ్ర పుస్తక మహోత్సవంలో భాగంగా విశాలాంధ్ర విజ్ఞాన సమితి, అరసం వారి సంయుక్త ఆధ్వర్యంలో అరసం ప్రచురణ 'ఈతరం కోసం-కథాస్రవంతి' పరిచయ సభ గురువారం జరి గింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ అరసం గుంటూరు జిల్లా శాఖవారు 'ఈతరం కోసం-కథాస్రవంతి' పేరుతో పాత, కొత్తతరం రచ యితల కథా సంకలనాలు వెలువరించారన్నారు. దాదాపు 42 మంది కథా రచయితలను పరిచయం చేశారని, ప్రతీ రచయిత ఉత్తమమైన కథలు ఎంచు కుని 10 నుంచి 12 కథలకు మించకుండా చిన్న విగా సంకలనాలు వేయడం వల్ల ఈనాటి యువ తరం కూడా చదివి ఆనందించగలిగే పద్ధతిలో ఆ సంకలనాన్ని రూపొందిస్తున్నారని చెప్పారు. ప్రధా నంగా రచయితను సమగ్రంగా పరిచయం చేస్తూ అరసం ఉద్యమంలో ప్రధాన భూమికను పోషిస్తున్న ప్రముఖులుగానీ లేదా ప్రముఖ కథా రచయితులు, విమర్శకులు చేతగానీ ఒక సమగ్రమైన పరిచయ వ్యాసం రాయించి పుస్తకానికి అదనపు విలువను జోడిస్తుందన్నారు. ఈ కథా సంకలనాలన్నీ కూడా 150 పేజీలకు మించకుండా ఉండటం వల్ల ప్రచురణ ఖర్చులు కూడా ప్రచురణకర్తలకు, కొని చదివేవారికి కూడా భారం కాకుండా చూడటం గొప్ప విషయమని అన్నారు. ఈ ఉద్యమంలో ఎంతో మంది సాహిత్య అభిమానులు, వారి కుటుంబ సభ్యులు అరసంకి కొద్దిపాటి ఆర్థిక చేయూత ఇవ్వడం సాహిత్యం పట్ల వారు ఒక సామాజిక బాధ్యతను నెరవేర్చినట్లుగా భావించాలని తెలిపారు. ప్రభుత్వ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ సుశీలమ్మ మాట్లాడుతూ 2014లో గుంటూ రు జిల్లా అరసం చేపట్టిన ఒక యజ్ఞంలాంటిది ఈకథా స్రవంతి ప్రచురణలు అని అన్నారు. నేటి యువత చదవటం మరచిపోతున్నారన్నారు. తెలు గులో అద్భుతమైన రచయితలు-రచయిత్రులు చిరస్థాయిగా నిలిచే ఎన్నో కథలు రాశారని, వాటిని నేటి యువతకు పరిచయం చేయాలనే సదుద్దే శ్యంతో ప్రముఖ రచయిత-రచయిత్రుల కొన్ని కథ లను తక్కువ ధరలో పెనుగొండ లక్ష్మీనారాయణ సంపాదకులుగా, వల్లూరు శివప్రసాద్ ప్రధాన సంపాదకులుగా ఇప్పటికీ నాలుగు విడత లుగా సుమారు 42 పుస్తకాలను ప్రచురించా రన్నారు. ఈ స్రవంతి ఇలాగే కొనసాగాలని సాహితీ ప్రియు లందరూ ఆశిస్తున్నట్లు ఆమె చెప్పారు. 2014లో మొదటి విడతలో పి.సత్యవతి కథలు ప్రచురించ డంలో తాను కూడా పాలు పంచుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. వక్తలైన కొప్పర్తి రాంబాబును, ఈతరం కోసం-కథాస్రవంతి కథా సంపాదకులు వల్లూరు శివప్రసాద్, డాక్టర్ సీహెచ్ సుశీలమ్మలను అరసం జిల్లా కార్యవర్గ సభ్యులు, యువ న్యాయవాది బుల్లా రవిబాబు వేదికపైకి ఆహ్వానించారు. ఈ సభలో అరసం జాతీయ కార్య దర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ, ప్రముఖ సాహి తీవేత్త మోదుగుల రవికృష్ణ, గుంటూరు విశాలాంధ్ర బుక్‌హౌస్ మేనేజర్ ఎం.మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

కొప్పర్తి రాంబాబు

నేటి కార్యక్రమాలు : శుక్రవారం సాయంత్రం ఆరు న్నర గంటలకు ప్రముఖ సంగీత విద్వాంసులు భూసురుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మధుర గాయకుడు ఘంటసాల శత జయంతి సభ జరుగు తుంది. శ్రీసాయి మంజీర కూచిపూడి ఆర్ట్ అకాడమి నాట్యాచార్య డాక్టర్ కాజ వేంకట సుబ్రహ్మణ్యం ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించనున్నారు.

విజ్ఞాన్స్ వర్సిటీ అధ్యాపకునికి పీహెచ్‌డీ

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పాద్య భరత్ సింగ్‌కు కర్ణా టకలోని మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఎంఏహెచ్ఈ) పీహెచ్‌డీ పట్టా అందజేసిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కార్యాలయం గురువారం తెలిపింది. 'ప్రిపరేషన్ అండ్ ఎవాల్యూషన్ ఆఫ్ మల్టిఫంక్షనల్ నానోపర్టికులేట్ టాపికల్ ఫార్ములేషన్స్ ఫర్ ద ట్రీట్‌మెంట్ ఆఫ్ స్కిన్ క్యాన్సర్' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేసింది. ఈయనకు మణి పాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఎంఏహెచ్ఈ) విద్యాసంస్థ లోని ఫార్మాస్యూటిక్స్ డిపార్ట్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్ ముతలిక్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొంది. ఈయన తన పరిశోధనలో 2 ప్రముఖ ఇంటర్నేషనల్ పేపర్లు, 2 బుక్ చాప్టర్లు ప్రచురించారని వెల్లడించింది. పీహెచ్‌డీ పట్టాపొందిన పాద్య భరత్ సింగ్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తదితరులు అభినందించారు.

పొట్టిశ్రీరాములు జీవితం ఆదర్శనీయం

విశాలాంధ్ర-గుంటూరు : తెలుగు మాట్లాడే ప్రజలందరికీ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమ రణ నిరాహార దీక్ష చేసి ప్రాణాల ర్పించిన అమరజీవి, మహాపురు షుడు పొట్టి శ్రీరాములు జీవితం తెలుగు ప్రజలందరికీ ఆదర్శనీయ మని ప్రధానోపాధ్యాయులు గేరా మోహనరావు అన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా కాకుమాను మండల పరిధిలోని అప్పాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(చర్చి కాంపౌండ్)లో ఆ మహనీయుని చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల కమిటీ ఛైర్‌పర్సన్ దోనపాటి సుప్రియ అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో హెచ్‌ఎం గేరా మోహనరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని మహమ్మద్ షహనాజ్ బేగం, అంగన్‌వాడి టీచర్ పొందుగల ఎస్తేరు, ఆయా శివమ్మ, ఏసమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తెనాలి : ఈ నెల 20,21 తేదీలలో జరిగే ఏపీ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం తెనాలి ప్రజా సంఘాల కార్యాల యంలో ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ జిల్లా 11వ మహాసభ బి.ముత్యా లరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలం బిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించకుండా రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు వంత పాడుతున్నాయని ఎద్దేవా చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మి కుల హక్కులు కాలరాస్తున్నారని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగే రాష్ట్ర మహాసభల్లో ఈ విషయాలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొం దిస్తామన్నారు. మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు జ్యోతిబసు, మున్సిపల్ శ్రామిక మహిళా కన్వీనర్ ఎం.శివలక్ష్మి, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రామచంద్రరావు, అధ్యక్షులు బి.ముత్యాలరావు, సీఐ టీయూ జిల్లా కార్యదర్శి ఎస్.ఎస్.చెంగయ్య, పొన్నూరు మండల కార్యదర్శి నిమ్మకూరు రమేష్ బాబు, తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వలి, యూనియన్ తెనాలి పట్టణ కార్యదర్శి మంగళగిరి వెంకటేశ్వర్లు, జిల్లాలోని మున్సిపాలిటీల కార్మికులు పాల్గొన్నారు.

తెలుగుజాతి గుండెల్లో పొట్టి శ్రీరాములుది శాశ్వత స్థానం

విశాలాంధ్ర-గుంటూరు : మద్రాస్ ప్రెసిడె న్సీలో ఆంధ్రులకు ఎదురైన అవమానాలను, అవహేళనలను కళ్లారా చూసి చలించిపోయిన పొట్టి శ్రీరాములు నా తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి తన తుదిశ్వాస వరకు పోరాడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాత, స్వతంత్ర సమర యోధుడు పొట్టి శ్రీరాములు తెలుగుప్రజల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని పొందారని గుంటూరు అర్బన్ జనసేన పార్టీ అధ్యక్షుడు నెరేళ్ల సురేష్ అన్నారు. గురువారం పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా హిందూ కాలేజీ కూడలిలోని ఆయన విగ్రహా నికి పూలమాలలు వేసి ఘననివాళులర్పిం చారు. తొలుత గుంటూరు నగర జనసేన పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, నగర నాయకులు బుడంపాడు కోటి పాల్గొన్నారు.

పాట ప్రజా ఉద్యమాల వేగుచుక్క కావాలి: గని

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పాట ప్రజా ఉద్యమాల వేగు చుక్క కావాలని ఇప్టా జాతీయ కార్యదర్శి, ప్రజా గాయకులు గని తెలిపారు. శ్రమ నుంచి పుట్టిన పాట శ్రమజీవులకు, సమాజ చైత న్యానికి దోహదపడాలన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాల యంలో గురువారం సాయంత్రం మనమూ పాడుదాం! రండి! కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గని మాట్లాడుతూ పాట ప్రభుత్వాలను కూల్చిందని, పాట ప్రభుత్వాలను నిలబెట్టిందన్నారు. నాటి స్వాతంత్ర్య పోరాటం మొదలు నేటి ప్రజావ్యతిరేక విధానాల వరకు పాట ప్రముఖ పాత్ర వహించిందన్నారు. పాట మానసిక వత్తిడిని, జబ్బులను సైతం దూరం చేసి మానసిక వికాసానికి దోహదం చేస్తుందని మానసిక శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. పాట నేడు మతతత్వ అరాచకాలకు వ్యతిరేకంగా దేశ సమైక్యత, సమగ్రతకు పాటు పడుతుందని తెలిపారు. సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పీఏస్ మూర్తి మాట్లాడుతూ పాట రెండు వైపుల పదును గల కత్తిలాందని, అది మంచిని, చెడును ఛేదిస్తుందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఔత్సాహిక గాయనీ, గాయకులు సాయిబాబా, రామకృష్ణ, శివరామయ్య, చంద్రమౌళి, రాజశేఖర్, వెంకటేశ్వరరావు, మల్లేశ్వరరావులు పాటలు పాడి అందరినీ అలరించారు.

CHANGE OF NAME

I, VALLURU SRINIVASARAO (Old Name) S/o. VALLURU LAKSHMI NARAYANA, R/o. D.No.4-19-117/10, Vikas Nagar 4th Lane, Guntur - 522007, Guntur District, A.P., Have changed my name to VALLURU SREENIVASA RAO. Hereafter my name is known as VALLURU SREENIVASA RAO.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India | కొత్తపేట బ్రాంచి, కొత్తపేట, గుంటూరు. ఫోన్: 0863-2263445

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తిపై)

రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(2)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీత(లు) : 1) మెస్సర్స్ వెంకట రమణ ఫ్రోజెన్ ఫుడ్స్, యజమానురాలు : శ్రీమతి మన్నెం వెంకటరమణ, ఫ్లాట్ నెం.501, పేరంటాలమ్మ టవర్స్, సాయిబాబా గుడి దగ్గర, లూర్దు హైస్కూల్ వెనుకవైపు, వసంతరాయపురం, గుంటూరు, 2) శ్రీమతి మన్నెం వెంకటరమణ, ఫ్లాట్ నెం.501, పేరంటాలమ్మ టవర్స్, సాయిబాబా గుడి దగ్గర, లూర్దు హైస్కూల్ వెనుకవైపు, వసంతరాయపురం, గుంటూరు, 3) శ్రీమతి మాదల వెంగమ్మ, భర్త : పెద రమణయ్య, డోరు నెం.7-19-160/సి, వసంతరాయపురం, గుంటూరు, 4) శ్రీ మాదల వెంకటేశ్వర్లు, తండ్రి : పెద రమణయ్య, డోరు నెం.7-19-160/సి, వసంతరాయపురం, గుంటూరు వారు బకాయి సొమ్ము రూ.11,79,086.38 పై॥ (అక్షరాల పదకొండు లక్షల డెబ్బైతొమ్మిది వేల ఎనభైఆరు రూపాయలు మరియు పైసలు ముప్పైఎనిమిది మాత్రము) తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ది.28-09-2022న డిమాండు నోటీసు జారీచేయడమైనది. బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 9 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.14-12-2022న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము రూ.11,79,086.38 పై॥ (అక్షరాల పదకొండు లక్షల డెబ్బైతొమ్మిది వేల ఎనభైఆరు రూపాయలు మరియు పైసలు ముప్పైఎనిమిది మాత్రము)(నోటీసు తరువాత చెల్లించిన అమౌంట్ తగ్గించబడును) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరి యు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.
సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

గుంటూరు, మల్లికార్జునపేట, 5వ లైను చివర, లూర్దు హైస్కూల్ దగ్గర, కోల్‌ఫిన్స్ సెంటర్ ప్రక్కన, గుంటూరులోని డి.నెం.190/యఫ్, డోరు నెం.7-19-160/సి నందు 230 చ॥గు॥ల విస్తీర్ణములో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్ మరియు 1వ అంతస్థు ఎసి షీట్ రూఫ్ షెడ్‌కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖాపుంచబడిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : 20 అ॥ల వెడల్పుగల రోడ్డు, దక్షిణం : డి. చెన్న కృష్ణయ్య యొక్క ఆస్తి, పడమర : కోల్‌ఫిన్స్ సెంటర్, ఉత్తరం : చిన్నమ్మదేవి యొక్క ఆస్తి.

స్థలం: గుంటూరు
తేది: 14-12-2022

సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు.

దస్తావేజులు పోయినవి (ప్రకటన)

నా క్లయింటు అశ్వథాటి అఖిల్, తండ్రి వీరబ్రహ్మ వరప్రసాద్, నివాసం : 54-20/2-12/1ఎ, ఫ్లాటు నెం.101, భాస్కర గ్రాండ్, గుణదల, విజయవాడ వారి నంజాయిషీ పొంది తెలియజేయునది..

నా క్లయింటుకు చెందిన గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ డివిజన్ యిలాకా, పెదవడ్లపూడి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన పెద వడ్లపూడి గ్రామం తాలూకా డి.నెం.152/బి రు నందు గల య.1.07 సెంట్లు భూమికి సంబంధించి గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయం నందు నా క్లయింటు పేరున రిజిష్టరు కాబడిన ఒరిజనల్ దస్తావేజు నెం.2301/2001, తేది : 26-04-2001 గల దస్తావేజులు మరియు అందుకు సంబంధించి ఇతర లింకు దస్తావేజుల జిరాక్సు కాపీలు గల సంచితో సహా సదరు భూమియొక్క అభివృద్ధి నిమిత్తం మా క్లయింటు ది. 11-12-2022వ తేదీన ఉదయం 9 గం॥ల సమయంలో పెదవడ్లపూడి గ్రామం వెళుతుండగా తాడేపల్లి, ఉండవల్లి క్రాస్‌రోడ్డు వద్ద నా క్లయింటు వాహనమునకు ఎదురుగా అతి ప్రమాదకరంగా ఓ సర్వీసు ఆటో నా క్లయింటు యొక్క వాహనము మీదకి రాబోగా, మా క్లయింటు సడెన్ బ్రేక్ వేసి ప్రక్కకు వెళ్ళడంతో సదరు ఒరిజినల్ దస్తావేజులతో కూడిన సంచి పడిపోయినది. అనంతరం మా క్లఅయింటు పరిశీలించుకొనగా దస్తావేజుల సంచి జారిపడి పోయినదని గ్రహించి వెంటనే ప్రమాద స్థలమునకు వెళ్ళి పరిశీలించి చుట్టుప్రక్కల విచారించిననూ ఒరిజనల్ దస్తావేజుల సంచియొక్క ఆచూకీ తెలియలేదు.

కావున సదరు ఒరిజినల్ దస్తావేజు నెం. 2301/2001 మరియు ఇతర లింకు దస్తావేజుల జిరాక్సు కాపీలు గల సంచి ఎవరికైనను దొరికిన యెడల ఈ క్రింది పేర్కొన్న నా చిరునామాకు 7 రోజుల లోపుగా స్వయంగా తీసుకుని వచ్చి కాని లేదా రిజిష్టర్డు పోస్టు ద్వారాగాని అందించగలరు. ఒరిజినల్ దస్తావేజు నెం. 2301/2001ని తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం లేదా రిజిష్టర్డు పోస్టు ఖర్చులు నా క్లయింటు ఇవ్వగలరు.

M. Bhavani Shankar, LL.M, M.B.A,
Advocate,
D.No. 21-11/15-4, Mallampalli Vari Street, Madhura Nagar, Vijayawada-11.
cell : 8886336666, 9652206666
Email : mbsbhavani@gmail.com
తేది : 15-12-2022, విజయవాడ

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

విశాలాంధ్ర-వినుకొండ : శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 41 మంది బాధితులకు వచ్చిన రూ.31.87 లక్షల సీఎం ఆర్థిక సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా బాధితులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బొల్లా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని పేదలను ప్రభుత్వం సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకుంటుందన్నారు. ఆరోగ్య అనుమతులు ఉన్న వైద్యశాలలోనే చికిత్స చేయించుకోవాలని అన్నారు. చాలా రకాల వ్యాధులను నేడు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చారన్నారు. అన్ని వైద్య సౌకర్యాలు, ఆయా విభాగాల్లో నిపుణులు ఉన్న ఆసుపత్రులకు మాత్రమే ఆరోగ్యశ్రీ అనుమతులు ప్రభుత్వం కల్పించిందని ప్రజలు గమనించి ఆరోగ్యశ్రీ అనుమతి ఉన్న ఆసుపత్రిలో చికిత్సను పొందాలని కోరారు. ఆరోగ్యశ్రీ ఉండి కూడా ఆసుపత్రి యాజమాన్యం వారు నగదును డిమాండ్ చేస్తే తమ దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యాక్రమంలో పట్టణ కన్వీనర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పింఛనుదారుల దినోత్సవం

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల దినోత్సవం వేడుకలు గురువారం పింఛనుదారుల సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘం పతాకాన్ని అధ్యక్షుడు గాదే కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం కార్యదర్శి కాళ్ళ కృష్ణమూర్తి 2022 సంవత్సరానికి ఆర్థిక నివేదికను సభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందారు. సహ అధ్యక్షులు భువనగిరి సుబ్రహ్మణ్యం సేవా సంఘం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం తహశీల్దార్ కిరణ్ కుమార్, ఉప ఖజానాధికారి ఎండి అజీముల్లా, ఎస్బీఐ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ బీవీ మోహన్ తమ సందేశాన్ని అందించారు. చివరిగా 75యేళ్లు నిండిన పెన్షనర్లకు శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కోశాధికారి, యూనిట్ కార్యవర్గ సభ్యులు, సంఘ అధ్యక్షులు, సహ అధ్యక్షులు, జనరల్ సెక్ర టరీ, కోశాధికారి, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర-శావల్యాపురం : విద్యుదాఘాతంతో మాజీ సర్పంచ్ మృతి చెందిన ఘటన మండలంలోని కారుమంచి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చుండూరి రాఘవమ్మ ఇంటి పనులలో బాగంగా గురువారం సాయంత్రం మిక్సీలో పిండి వేసే క్రమంలో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. చుండూరి రాఘవమ్మ కారుమంచి గ్రామానికి ఎకగ్రీవ సర్పంచిగా సేవలందించారు. అలాగే ఈ నెల 19వ తేదిన ఈపూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మృతురాలి బర్త చుండూరి వెంకటేశ్వర్లు శావల్యాపురం మండల పరిషత్ అధ్యక్షునిగా, కారుమంచి సర్పంచ్‌గా, వైసీపీ మండల కన్వీనర్‌గా పని చేశారు. రాఘవమ్మ మృతితో గ్రామాల్లో విషాదచాయలు అలముకున్నాయి. మృతురాలి కుటుంబం రాజకీయ నేపథ్యం కావటంతో మరణవార్త తెలియగానే మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రాఘవమ్మను కడసారి చూసేందుకు తరలివచ్చారు. మృతురాలికి భర్త, కుమారుడు ఉన్నారు. కుమారుడు ఉద్యోగరిత్యా విదేశాలలో ఉండటంతో అంత్యక్రియలు శనివారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎంపవర్‌తో మెడిక్స్ భాగస్వామ్యం

గుంటూరు: అంతర్జాతీయ హెల్త్ మేనేజ్‌మెంట్ కంపెనీ, మెడిక్స్ ఇప్పుడు ప్రభావవంతమైన స్పందనలను ఆరోగ్య అవసరాల కోసం అందిస్తూనే లక్షలాది మంది వినియోగదారులకు 300 మందికి పైగా అంతర్గత ఫిజీషియన్లతో పాటుగా అంతర్జాతీయంగా 4500కు పైగా ప్రపంచ శ్రేణి స్పెషలిస్టులతో సేవలను అందిస్తుంది. ఈ సంస్థ ఇప్పుడు ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యక్రమం ఎంపవర్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం చేసుకుంది. ఈ సంస్థ తనతో పాటుగా 600 మందికి పైగా అనుభవజ్ఞులైన మానసిక ఆరోగ్య నిపుణును వెంట తీసుకురావడంతో పాటుగా ప్రపంచశ్రేణి, శాస్త్రీయంగా నిరూపితమైన సాంకేతికతలను సైతం అందిస్తూ ప్రపంచ వ్యాప్తంగా 121 మిలియన్‌ల మందిపై సానుకూలంగా ప్రభావం చూపుతుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఎంపవర్ మరియు మెడిక్స్ లు సమగ్రమైన, అత్యాధునిక టెక్ పరిష్కారాలను అందిస్తూ భారతదేశంలో ఆరోగ్య సేవలను మరింతగా అందుబాటులోకి తీసుకురానున్నాయి.

అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : దేశంలో భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన వారిలో పొట్టి శ్రీరాములు చేసిన కృషి అనిర్వచనీయమని, ఆయన చిరస్మణీయులని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. కలెక్టరేట్, నరసరావుపేట పట్టణంలో జరిగిన పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమానికి కలెక్టర్ హాజరై ఘన నివాళి అర్పించారు. పొట్టి శ్రీరాములు సేవా సమితి వారి ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణం శివుని బొమ్మ సెంటర్ వద్ద పొట్టి శ్రీరాములు, దివంగత మాజీ ముఖ్య మంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య విగ్రహాలకు నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ శివశంకర్‌లు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన కిట్లు పంపిణీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, డీడీఓ మహాలక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

విశాలాంధ్ర-వినుకొండ : అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ వర్ధంతి సందర్భంగా వినుకొండ పట్టణంలో వైసీపీ కార్యాలయంలో వారి చిత్రపటానికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో.... అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వినుకొండ పట్టణంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వినుకొండ తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య నాయకులు మోటుమర్రి నరసింహారావు, పువ్వాడ కృష్ణ, గట్టుపల్లి శ్రీనివాసరావు, పెనుగొండ శ్రీనివాసరావు, చిలుకూరి కోటేశ్వరరావు, పొత్తూరి రాము, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో..... ఆంధ్ర రాష్ట్ర పితామహుడు ఆర్యవైశ్య ముద్దు బిడ్డ అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆర్యవైశ్యులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు గజవల్లి పవన్, అపరాలు, ధాన్యం బ్రోకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గట్టుపల్లి శ్రీనివాసరావు, తటవర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..... వినుకొండ బీజేపీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం జరిగింది. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు సుధా గణేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కోట వెంకట సుధాకర్, దేసు వెంకట లక్ష్మీనారాయణ, పట్టణ కోశాధికారి దేవతి చిన్న నరసింహారావు, అప్పల రాజా, గర్రె అనిల్, ఎర్రం రాము, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి శాస్త్రవేత్త కావాలి

విశాలాంధ్ర-రెంటచింతల: ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదిగేలా జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. విద్యారంగంలో నూతన ఒరవడి సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నట్లు తెలిపారు. మండలంలో వివిధ పాఠశాలల చిన్నారులు రూపొందించిన 42 ప్రాజెక్టులను పరిశీలించారు. వీటిలో ఆదర్శ పాఠశాల-3(జెట్టిపాలెం), జడ్పీ పాలువాయి, జడ్పీ తుమృకోట పాఠశాలలు ఒక్కొక్కటి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంఈఓ వెంకటేశ్వర్లు ప్రకటించారు. స్థానిక ఎంపీయుపీ పాఠశాలలో నూతనంగా శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీచేయనున్న రాగిజావ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీపీ చౌడేశ్వరీ, ఉమామహేశ్వరరెడ్డి, పూజల రామయ్య, కట్టమూరి శ్రీనివాతరావు, యారం శౌరెడ్డి, ఇన్నారెడ్డి పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బాల బాలికలు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో ఎంపీపీ

విశాలాంధ్ర-దుర్గి: పల్నాడులో ప్రసిద్ధి గాంచిన మహాశక్తి పీఠం, నిదానంపాడులో వేంచేసియున్న అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారిని దుర్గి మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు యేచూరి సునీత సాయిశంకర్ దంపతులు గురువారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు సాదర స్వాగతం పలికారు. వారికి ప్రధాన అర్చకస్వాములు విజయ్ కుమార్ ప్రత్యేక పూజలు చేసి ఆశ్వీరచనాలు అందజేశారు. అనంతరం ఎంపీపీ దంపతులను అర్చకులు పూలాంకరణ చేసి పట్టువస్త్రం సమర్పించారు.

వడ్డేశ్వరంలో విద్యార్థి బలవన్మరణం

విశాలాంధ్ర-తాడేపల్లి : వడ్డేశ్వరంలోని ఓ కాలేజ్‌లో బీబీఏ మూడో సంవత్సరం చదువుతున్న మండపాటి అజయ్(21) అనే విద్యార్థి సన్ రైజ్ అపార్ట్‌మెంట్ ఎదురుగా ఓ రూమ్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. విద్యార్థికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కొంతకాలంగా విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపించకపోవటం, కాలేజీపై ఎలాంటి చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.

పంట తెగుళ్లపై జాగ్రత్తలు వహించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మిర్చి, శనగ పంటలో ఆశించే తెగుళ్లు, పురుగుల నుంచి రైతులు తగిన సమయంలో జాగ్రత్తలు పాటించి పంటను రక్షించుకోవాలని పల్నాడు జిల్లా శిక్షణా కేంద్రం కో ఆర్డినేటరు శివకుమారి, చిలకలూరిపేట మండల వ్యవసాయాధికారి టి.లత సూచించారు. ఏఈవోలు, ఏఈవోలతో కలిసి మండలంలోని రాజాపేట గ్రామంలోని శనగ, మిర్చి పొలాలను శుక్రవారం సందర్శించి తగు సూచనలు అందజేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు శనగపంటలో ఎదుగుదల తక్కువగా ఉందని, దీని నివారణకు 19:19:19 లేదా మల్టీకే 5 గాములు లీటరు వీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. కేవలం పురుగు మందుల మీదే ఆధారపడకుండా వేపి పిండి చేలకు వేసి, జీవసంబంధి పురుగుమందువైన బవేరియా, మెటానైజయం లను, ఇతర రసాయనాలను మార్చి మార్చి వాడుకోవాలని, మోతాదుకు మించి యూరియా, కాంప్లెక్సు ఎరువులను వాడరాదని తెలిపారు.

పరిశోధన స్థాయి పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: విద్యార్థుల్లో పరిశోధన స్థాయి పెంపొందించే దిశగా సైన్స్ ఉపాధ్యాయులు విశేష కృషి చేయాలని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ గురువారం నిర్వహించారు. మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 25 సైన్స్ ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యతను ఉపయోగించి వినూత్న ఆలోచనలకు పదును పెట్టి అత్యున్నత ప్రయోగాలు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక వసతులను ఏర్పాటు చేస్తున్నదని వీటిని అందిపుచ్చుకొని అభివృద్ధి సాధించాలని కోరారు. ఎంఈఓ మద్దికుంట సాంబశివరావు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం నేటి ఆధునిక సమాజానికి వెన్నెముక వంటిదన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ఎం శ్రీనివాసరావు, బివి నాగేశ్వరరావు, చంద్రశేఖర్, వసంతరావు, శివ నాగేశ్వరరావు, రత్నాలత, కిషోర్, అబ్దుల్లా, హభి, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

21,22 తేదీల్లో 'వివా వీవీఐటీ 2కే22-23'

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వీవీఐటీ కళాశాలలో డిసెంబర్ 21, 22 తేదీలలో జాతీయ స్థాయి యువజనోత్సవం 'వివా వీవీఐటీ 2కే22-23' నిర్వహించనున్నట్లు కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. స్టూడెంట్ యాక్టివిటి కౌన్సిల్(శాక్) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలో విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత, నైపుణ్యం, కళాత్మకతను వెలికితీసే విధంగా సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక విభాగాలలో 78 అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ యువజనోత్సవానికి సంబంధించిన ప్రచార ప్రతులను శాక్ విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున రెడ్డి, డీన్ ఆఫ్ ఎకడమిక్స్ డాక్టర్ కె.గిరిబాబు, కన్వీనర్ డాక్టర్ కె.సత్యనారాయణ, డాక్టర్ భానుమూర్తి పాల్గొన్నారు. వివా వివిఐటి కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ యువజనోత్సవంలో పాల్గొను విద్యార్థులు 'వివిఐటిగుంటూరు' వెబ్‌సైట్ నందు వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

బలాత్కార యత్నంపై ఫిర్యాదు

విశాలాంధ్ర-యడ్లపాడు: ఉన్నవ గ్రామ శివారు మర్రిపాలెం గ్రామానికి చెందిన 15 సంవత్సరాలు గల తనను ఫిరంగిపురం గ్రామానికి చెందిన రేపూడి రవి కిషోర్ ఏలియాస్ ఏసుబాబు అని వ్యక్తి ఈనెల 14వ తేదీ తెల్లవారుజామున తనపై అత్యాచారం చేయబోయాడని యడ్లపాడు పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పైడి రాంబాబు తెలిపారు. నాలుగు గంటల సమయంలో తాను తన ఇంటి బయటకు టాయిలెట్‌కు వచ్చిన సమయంలో తనంటే ఇష్టమని తన కోరిక తీర్చమని దౌర్జన్యం చేయబోయాడని, తాను ఇంట్లోకి పారిపోయానని ఫిర్యాదులో వివరించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-తెనాలి : రూరల్ మండలం ఖాజీపేట, హాఫ్‌పేట గ్రామాల వద్ద గురువారం తెల్లవారుఝామున అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని తాలూకా పోలీసులు పట్టుకున్నారు. ఖాజీపేట వద్ద దొరికిన వాహనాన్ని తరలిస్తుండగా, సోమసుందరపాలెం తెనాలి మధ్య మరొక వాహనంలో తరలిస్తున్న అక్రమ రేషన్ బియ్యం రెండు వాహనాలు పోలీస్ స్టేషన్‌కి తరలించారు. మొత్తం 80 క్వింటాలు ఉండొచ్చని పోలీసులు తెలిపారు.

సేవలందించటంలో రోటరీ కీలక పాత్ర

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వైద్య సేవలు, సామాజిక సేవలు అందించటంలో రోటరీ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని రోటరీ జిల్లా 3150 గవర్నర్ తాళ్ళ రాజేశేఖర్ రెడ్డి అన్నారు. రొటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేటకు అధికార పర్యటనలో భాగంగా అయన పాల్గొని ప్రసంగించారు. రొటరీ క్లబ్‌లు, రోటరీ ఫౌండేషన్ సహకారంతో కోట్లాది రూపాయలను పేదలకోసం వినియోగిస్తున్నారన్నారు. పాఠశాలలలో మౌలిక వసతులు ఏర్పాటు, గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ వికాస్ కార్యక్రమం క్రింద వ్యవసాయ, మౌలిక వసతుల అభివృద్ధి వంటి కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం గ్రామం స్వాగత బోర్డులను ప్రారంభించి, విద్యార్థులకు నోట్ బుక్స్, భోజనం ప్లేట్స్, రైతులకు ట్రైవాన్ స్ప్రేయర్ అందజేశారు. దంత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ గల్లా సాంబాశివరావు, క్లబ్ అధ్యక్షులు తాళ్ళ అంజి రెడ్డి, కార్యదర్శి హరదాసుల శ్రీనివాసరావు, చిలుకురి శ్రీరామ్మూర్తి, చిలుకూరి శ్రీనినివాసరావ్, దండ లక్ష్మినారాయణ, మహేష్, వేమనరెడ్డి, కాపు వెంకటరావ్, వెంకటనారాయణ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ పనితీరుపై ఆగ్రహం

విశాలాంధ్ర-యడ్లపాడు: యడ్లపాడు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ పని తీరుపై కోట, లింగరావు పాలెం, యడ్లపాడు గ్రామాల ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంతలు తీయించి నెలలు దాటినా విద్యుత్ స్తంభాలు పాతకపోవటం ఏమిటని, కోట గ్రామంలో కొత్త లైన్ నిర్మించాలని ఎన్నిసార్లు కోరినా స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ తీర్మానాలు ఇవ్వలేదన్న విద్యుత్ ఏఈ సాంబశివరావు వివరణకు ఇన్నాళ్లు రాతపూర్వకంగా ఇవ్వమని అడగకుండా కాలయాపన చేశారని, ఇప్పుడు అడగడం ఏమిటని ప్రశ్నించారు. యడ్లపాడు ఎంపీటీసీ సుభాని మాట్లాడుతూ తమ గ్రామంలో రెండు స్తంభాలు వేయమని అడిగామని గుంతలు కూడా శాఖ వారే తీసి స్తంభాలు పాతకుండా వదిలేశారని ప్రశ్నించారు. ఎస్టీమేట్లు వేసి ఎంతో చెబితే డబ్బులు చెల్లించేవారమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్ మాట్లాడుతూ వచ్చే సమావేశంలోపు విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎడ్లపాడు ఎంపీడీవో వై.హనుమ రెడ్డి, తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, ఎంఈఓ శ్రీనివాసరావు, అధికారులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో రొంపిచర్ల, వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీ నిమిత్తం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆయా వైద్యాధికారులు డాక్టర్ స్వాతి, డాక్టర్ మురళీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో రొంపిచర్ల ఆరోగ్య ఉపకేంద్రంలో 1, బుచ్చిపాపన్న పాలెంలో 1, సుబ్బయ్యపాలెంలో 1, కొనకంచి వారిపాలెంలో 1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో వి.రెడ్డిపాలెం ఆరోగ్య ఉపకేంద్రంలో 3, సంతగుడి పాడులో 1, కొత్తపల్లిలో 1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 18లోగా ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంప్రదించాలని అన్నారు.

వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-వినుకొండ : పట్టణంలోని 3వ వార్డు, 4వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా గురువారం వార్డులోని ప్రతి గడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముందుకు సాగారు. వారితో పాటు పట్టణ వైసీపీ నాయకులు, నియోజకవర్గ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జనసేన నాయకులకు అభినందన

విశాలంధ్ర-పిడుగురాళ్ల: పట్టణంలోని నాల్గవ వార్డులో గల అంబేద్కర్‌కాలనీలో కల్వర్టులు నిర్మించి బోరింగ్ పంపులు మరమ్మతులు చేయించాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 18న మున్సిపల్ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఆ సమస్యను పూర్తిచేసిన మున్సిపల్ అధికారులకు సహకరించిన జనసేన సైనికులకు జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ ఖాశింసైదా గురువారం కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన జనసేన నాయకులను స్థానికులు అభినందించారు.

పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర - నిజాంపట్నం : మాండూస్ తూఫాన్ కారణంగా వరి పంట నష్ట పోయిన రైతుల జాబితాను అంచనా వేసి పేర్లు నమోదు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి వాగోలు బుష్ తెలిపారు. గురువారం మండలంలోని హారిస్ పేట గ్రామంలో పంట దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మాండూస్ తూఫాన్ కారణంగా పంట నష్ట పోయిన రైతుల జాబితాను అంచనా వేయడానికి గ్రామాల్లో వీఏఏ లు, వీఆర్‌ఓలు, విలేజ్ సర్వేయర్ ల బృందం క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి పంట నష్ట పోయిన రైతుల జాబితాను తయారు చేస్తున్నారని చెప్పారు.వ ండలంలో ఎవరైనా రైతులు తమ పంటకు నష్టం జరిగినట్లు అయితే గ్రామంలో పంట పరిశీలనకు వచ్చే క్షేత్రస్థాయి బృందంకు పట్టదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జెరాక్స్ కాపీలను అందజేసి పంట నష్టం వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ. నెంబరు 75/2016 ఇన్
ఓ.ఎస్ నెంబరు 141/2010

బిట్వీన్
కొండెపర్తి ఉమాదేవి పిటిషనర్ - వాది
అండ్
పట్టెల పూర్ణచంద్రరావు వగైరాలు - రెస్పొండెంట్స్ ప్రతి వాదులు

ఆర్ 3 : పట్టెల రమ్యశ్రీ, తండ్రి రవీంద్రనాథ్ టాగూర్, కెరాఫ్ యర్రంశెట్టి హనుమంతరావు, విశ్రాంత మండల స్పోర్ట్సు అధికారి, డోరు నెంబరు 16-67, పిడుగురాళ్ల మునిసిపాలిటీ, మండలం, పల్నాడు జిల్లా.

ఆర్ 4: పట్టెల శివ వెంకట సూర్య ప్రకాష్, **తండ్రి రవీంద్రనాథ్ టాగూర్,** కెరాఫ్ యర్రంశెట్టి హనుమంతరావు, విశ్రాంత మండల స్పోర్ట్సు అధికారి, డోరు నెంబరు 16-67, పిడుగురాళ్ల మునిసిపాలిటీ, మండలం, పల్నాడు జిల్లా,

పిటిషనర్ / వాది పై నెంబరు దావాలో ఐ.ఏ. నెంబరు75/2016దున ప్రిలిమినరీ డిక్రీని అనుసరించి ఆస్తులు భాగపంపీణీలు నిమిత్తం ఫైనల్ డిక్రీ ప్రకటించమని కోరుచూ ఐ.ఏ. నెం 75/2016 దాఖలు చేసినందున, ఐ.ఏ. షెడ్యూలు దాఖలా 1వ ఐటం గురించి ఫైనల్ డిక్రీ పాస్ చేయుటలో మీకు గల అభ్యంతర ములను తెలుపమని పై కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీరు సదరు పిటిషన్ సంగతులు తెలిసివుండి కూడా ఉద్దేశ్యపూర్వకముగా పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్ సందు నోటీసులు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు మీపై ఈ పేపర్ ప్రకటన ద్వారా ఫైనల్ డిక్రీ పిటిషన్ పెండింగ్ విషయమును మీకు తెలియపరచమన్నందున తెలియచేయడమైనది.

సదరు ఫైనల్ డిక్రీ పిటిషన్ ఐ.ఏ. నెంబరు 75/2016 **ది. 23.12.2022వ తేదిన ఉదయం 10.30 గంటలకు** వాయిదా అయివున్నది. కావున మీరు ఆరోజున అనగా **23.12.2022వ తేదిన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గాని వకీల్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఉన్న అభ్యంతరములు లేదా ఆక్షేపణలును తెలుపుకోనగలరు. లేని యెడల మీ పరోక్షం సందు విచారించి పై కోర్టు వారు తీర్మానించెదరని యిందుమూలముగా మీకు తెలియచేయడమైనది.

(By Order of the Court)
కనకం ఆదినారాయణ, MA, BL
అడ్వకేట్, గురజాల, పల్నాడు జిల్లా
సెల్ నెంబరు: 9558135746
గురజాల, 15.12.2022

బహిరంగ ప్రకటన

నాక్లయింటు "శేషశాయి కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్" గుంటూరు తరపున మేనేజింగ్ డైరెక్టర్ గుంటూరు సిటీ, లక్ష్మీపురం 4వ లైను, (ప్రస్తుత నివాసం: గుంటూరుసిటీ, పండరీపురం 4వ లైను, శ్రీ బాలాజీ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నెం.201) కాపురస్తులు పాలడుగు రంగయ్య గారి కుమారుడు పాలడుగు అంజయ్య గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింటుకు సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గల ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని 1) తోకల రాంబాబు గారు ది.31-03-1986వ తేదీన గుంటూరు సిటీ, నగరంపాలెం కాపురస్తులు షేక్ సత్తార్ సాహెబ్ గారి భార్య సఫరాబీ గారి వలన తోకల రాంబాబు గారు వారి స్వార్జితపు సొమ్ముతో క్రయం పొంది గుంటూరు జిల్లా రిజిస్ట్రారువారి ఆఫీసులో 1వ పుస్తకం ద.నెం.3419/1986రుగా రిజిస్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా తోకల రాంబాబు గారికి సంక్రమించిన చ.గ.246లు స్థలమున్నూ, 2)కొండారెడ్డి సుబ్బయ్యగారు ది.06-08-1985వ తేదీన గుంటూరు సిటీ, నంగడిగుంట కాపురస్తులు దాచేపల్లి కాశయ్య గారి కుమారుడు దాచేపల్లి రామారావు గారి వలన కొండారెడ్డి సుబ్బయ్య గారు వారి స్వార్జితపు సొమ్ముతో క్రయం పొంది గుంటూరు జిల్లా రిజిస్ట్రారువారి ఆఫీసులో 1వ పుస్తకం ద.నెం.8274/1985రుగా రిజిస్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా కొండారెడ్డి సుబ్బయ్య గారికి సంక్రమించిన చ.గ.100లు స్థలమున్నూ వెరశి పై విధముగా వారికి సంక్రమించిన చ.గ.346లు స్థలమును వారు స్వాధీనపరచుకొని సర్వ హక్కులతో అనుభవించుచున్నంతలో వారు ది.20-02-2006వ తేదీన నాక్లయింటు అయిన "శేషశాయి కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్" గుంటూరు తరపున మేనేజింగ్ డైరెక్టర్ పాలడుగు అంజయ్య గారికి విక్రయించి వారి పేరిటికి శ్రీ నల్లపాడు సబ్.రిజిస్ట్రారువారి ఆఫీసులో 1వ పుస్తకం ద.నెం.854/2006రు గా రిజిస్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా సదరు చ.గ.346లు ఆస్తి నాక్లయింటు అయిన "శేషశాయి కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్" గుంటూరు తరపున మేనేజింగ్ డైరెక్టర్ అంజయ్యగారికి సంక్రమించి సర్వ సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తముతో అనుభవించుచున్నారు. నాక్లయింటు వారి దగ్గరున్న దస్తావేజులు అయిన ద.నెం.3419/1986, ద.నెం.8274/1985, ద.నెం.854/2006 ఒరిజినల్స్‌ను అనగా రెండు లింకు ఒరిజినల్స్ వీటిద్వారా రిజిస్టర్ అయిన ఒరిజినల్ దస్తావేజు మొత్తం మూడు దస్తావేజులు ఒక కవరులో పెట్టుకొని ది.12-12-2022వ నాక్లయింటు గుంటూరు ఆర్.టి.ఓ. ఆఫీసు దగ్గరలోని ఫోటోస్టాట్ షాప్‌కు జిరాక్స్ నిమిత్తం ద్విచక్రవాహనంపై వెళ్ళుచుండగా మార్గమధ్యలో పోయినవి. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నాక్లయింటుకు అందజేయగలరు. సదరు ఆస్తి విషయమై గాని మరియు లింకు దస్తావేజుల విషయమైగాని ఎవరికైనా, ఎవరైనా అన్యాక్రాంతములు చేసినయెడల అలాగే ఏవిధమైన అభ్యంతరములు,ఆక్షేపణలు ఉన్నయెడల నాకుగాని, నా క్లయింటుకుగాని ఈ ప్రకటన ప్రచురితమైన తేది నుండి 15 రోజులలోగా తెలియజేయగలరు. లేనియెడల సదరు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నిష్పేచి ఆస్తిగా భావించుకొనబడును మరియు పై తెలిపిన 15 రోజుల గడువు దాటిన తరువాత ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వచ్చినయెడల అవి నాక్లయింటును బైండుచేయజాలవు.

షెడ్యూలు: 1వ అయిటం: గుంటూరు డి॥, నల్లపాడు సబ్.డి॥ ఇలాకా, జి.యం.సి. ఏరియాలో చేరి టౌన్ సర్వే కానటువంటి అంకిరెడ్డిపాలెం గ్రామ డి.నెం. 177/ఏ రు అయినప్పటికీ దరిమిలా అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఆఫీసు వారి రీ-సర్వే దాఖలా డి.నెం.178/సి1/1ఏరు విస్తీర్ణం య.4-80సెంట్లు మింజుమలె నెం.7రు ప్లాటు చ.గ.246లు స్థలమునకు **హద్దులు. తూర్పు:** అ.9లు వెడల్పుగల దారి హద్దు, అ.33-09లు, **దక్షిణం:** జోజిగారి స్థలము హద్దు, అ.66లు, **పడమర:** చల్లా చలపతిరావుగారి ఆస్తిహద్దు, అ.33-09లు, **ఉత్తరం:** వకీర్ అహమ్మద్ గారి నెం.6 ప్లాట్ స్థలము హద్దు, అ.65-03లు. ఈ హద్దుల మధ్య చ.గ. 246లు లేక చ.మీ. 205.69ర్లు ఖాళీ నివేశన స్థలము మాత్రం.

షెడ్యూలు: 2వ అయిటం: గుంటూరు డి॥, నల్లపాడు సబ్.డి॥ ఇలాకా, జి.యం.సి. ఏరియాలో చేరి టౌన్ సర్వే కానటువంటి అంకిరెడ్డిపాలెం గ్రామ డి.నెం.177/ఏ రు అయినప్పటికీ దరిమిలా అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఆఫీసు వారి రీ-సర్వే దాఖలా డి.నెం.178/సి1/1ఏరు విస్తీర్ణం య.4-80సెంట్లు మింజుమలె చ.గ.100రుస్థలమునకు **హద్దులు. తూర్పు:** అ.9లు వెడల్పుగల దారి హద్దు, అ.13-08లు, **దక్షిణం:** పగదాల పెద అంజనేయులుగారి స్థలము హద్దు, అ.66లు, **పడమర:** చల్లా సత్యనారాయణమ్మగారి ఆస్తిహద్దు, అ.13-08లు, **ఉత్తరం:** తోకల నాగేంద్రమ్మ గారి స్థలము హద్దు, అ.66లు. ఈ హద్దుల మధ్య చ.గ.100లు లేక చ.మీ.83.61ర్లు ఖాళీ నివేశన స్థలము మాత్రము వెరశి రెండు అయిటంలు చ.గ.346లు లేక చ.మీ. 289.29ర్లు స్థలం మాత్రం.

నాగ సాయిరామ్ తోట, హైకోర్టు అడ్వకేట్ & ఆఫీసర్ ఆఫ్ ది కోర్టు,
శ్రీనగర్ మెయిన్‌రోడ్డు, గుంటూరు. సెల్: 7671099227
గుంటూరు తేది: 15-12-2022

చట్టవ్యతిరేకంగా ప్రవర్తిస్తే ఉపేక్షించొద్దు: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. క్యాంప్ కార్యాలయంలో గురువారం పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని కోడి పందాలు, పేకాట జరిగే అవకాశం ఉందని చట్టవ్య తిరేకంగా ప్రవర్తిస్తే ఉపేక్షించొద్దని తెలిపారు. గతంలో పట్టుబడ్డ వారిని ముందస్తు బైండోవర్ చేయాలన్నారు. పండగల దృష్ట్యా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. రాత్రి సమయాలలో వేగంగా, అధిక ధ్వనులు సృష్టిస్తూ బైకులు నడిపేవారిని నియంత్రిం చాలని తెలిపారు. స్పందనలో వచ్చిన ఫిర్యాదులపై అశ్రద్ధ వహించరాదని, విచారించే సమయంలో ఫిర్యాదితో ఉన్న ఫొటోను కచ్చితంగా పొందుపరచాలన్నారు. బీటు వ్యవస్థను మరింత పటిష్టం చేసి ప్రతి బీట్ వాహనానికి కచ్చితంగా సైరన్‌తో లర్కింగ్ బీట్లను, సర్ప్రైజ్ బీట్లను నిర్వహించా లన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాల న్నారు. జాతీయ, రాష్ట్రీయ రహదారులపై, దాబాలు. పెట్రోల్ బంకులు, టీ సెంటర్ల వద్ద వాహనాలను పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు. పొగమంచు కారణంగా బ్యారికేడ్లను రాత్రి సమయంలో తొలగించాలని అవసరమైన చోట డ్రమ్ములకు బదులుగా పాత టైర్లు ఏర్పాటు చేయాలన్నారు. నిర్దిష్ట దూరాన్ని పాటిస్తూ జిగ్ జాగ్ పద్ధతిలో డ్రమ్ములను ఏర్పాటు చేయాలన్నారు. సాయంత్రం సమయాల్లో బ్యాంకులు, ఏటీఎంలు, కాలేజీల వద్ద విజిబుల్ పోలీసింగ్ ఏర్పాటు చేయాలన్నారు. బైండోవర్ అతిక్రమించే వారిపైన ఎమ్మార్వో సమక్షంలో అపరాధ రుసుం విధించాలన్నారు. డయల్ 100 కాల్స్ పట్ల త్వరితగతిన స్పందించాలని నిర్లక్ష్యం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల, చీరాల, రేపల్లె డీఎస్పీలు ఏ.శ్రీనివాసరావు, పి.శ్రీకాంత్, టి.మురళి కృష్ణ, ఏఆర్-డీఎస్పీ ఎం.డి.హెచ్. ప్రేమ్ కుమార్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఎం.మురళి కృష్ణ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు "శేషసాయి కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్" గుంటూరు తరపున మేనేజింగ్ డైరెక్టర్ గుంటూరు సిటీ, లక్ష్మీపురం 4వ లైను కాపురస్తులు పాలడుగు రంగయ్య గారి కుమారుడు పాలడుగు అంజయ్య గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింటుకు సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములుగల ఈదిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పాలడుగు అంజయ్యగారు ది.16-12-2005వ తేదీన కన్యకాపరమేశ్వరి కోల్డ్‌స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున పవర్ ఆఫ్ అటార్నీ అయిన పి.గోపికృష్ణగారి వలన పాలడుగు అంజయ్యగారు వారి స్వార్జితపు సొమ్ముతో క్రయం పొంది క్రాయించుకున్న విక్రయ అగ్రిమెంటు రీత్యా పాలడుగు అంజయ్యగారికి సంక్రమించిన య.1-00సెంట్లు అందులోని చ.అ.8000లు లో అయిదు అంతస్తుల కట్టడంపై పాలడుగు అంజయ్య సర్వసంపూర్ణ హక్కు [illegible]

Schedule:Door No.25-16-304/97, S.No.177/A1,Extent of Land about :About 1 Acre, Chamber built up area : About 800Sft with 5 floors. Machinery: 1 Compressor of Kirloskar MAKE 5 Cooling Coils, Ammania distribution System, Electric Panel etc.,Accessories which are in working condition.

నాగ సాయిరామ్ తోట, హైకోర్టు అడ్వకేట్ & ఆఫీసర్ ఆఫ్ ది కోర్టు,
శ్రీనగర్ మెయిన్‌రోడ్డు, గుంటూరు. సెల్: 7671099227
గుంటూరు తేది: 15-12-2022

ఎస్పీ క్యాంప్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయాన్ని ఎస్పీ వకుల్‌జిందాల్ గురువారం ప్రారంభించారు. బాపట్ల అగ్రికల్చలర్ ఇంజనీరింగ్ కళశాలలో ప్రాంగణంలో కేటాయించిన భవనాన్ని ఆధునీకరించి ఎస్పీ చాంబర్, సమావేశ మందిరంను గురువారం వేదమంత్రాలతో పూజలు అనంతరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించడానికి పోలీస్ శాఖకు అవసరమైన కనీస సౌకర్యాలను ఒకదాని తరువాత మరొకటిగా కల్పిస్తున్నామన్నారు. గతంలో ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందికి అవసరమైన ఏ.ఆర్ కార్యాలయం, కవాతు మైదానాన్ని మినిరల్ వాటర్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. నేర ఛేదనలో నైపుణ్యత గల పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా సెంట్రల్ క్రైమ్ విభాగాన్ని ఏర్పాటు చేసి వారికి వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ దగ్గరలో నిరుపయోగంగా ఉన్న పోలీస్ క్వార్టర్స్‌ను ఆధునీకరించి జిల్లా సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రారంభించామన్నారు. అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల, చీరాల, రేపల్లే డీఎస్పీలు ఎ.శ్రీనివాసరావు, పి.శ్రీకాంత్, టి.మురళికృష్ణ, ఏఆర్ డీఎస్పీ ఎం.డి.హెచ్. ప్రేమ్ కుమార్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐ ఏ.శ్రీనివాస్, సీసీఎస్ సీఐ ఎం.మురళి కృష్ణ, అడ్మిన్ ఆర్ఐ ఎల్.మన్మథ రావు , వెల్ఫేయిర్ ఆర్ఐ బి.శ్రీకాంత్ నాయక్ తదితరులున్నారు.

యాజలిలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



విశాలాంధ్ర - కర్లపాలెం : గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టింది. దీనిలో భాగంగా గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవసర మైన వసతులు కల్పించేందుకు పర్యవేక్షణ చేశారు. దీంతో యాజలి గ్రామంలో సీసీ రోడ్లకు సర్పంచ్ నాదేండ్ల భానుప్రసాద్, మాజీ సర్పంచ్ గుంద్రెడ్డి శివలు శంకుస్థాపన చేశారు. దుండివారిపాలెం గ్రామంలో సర్పంచ్ పులుగు గోవిందమ్మ మునిరెడ్డిలు సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాకోబు, ఇక్కుర్తి శ్రీనివాసరావు, కార్యదర్శి సునీత తదితరులున్నారు.

రేపల్లె పురపాలక సంఘం కార్యాలయం

ఆర్.ఓ.సి.నెం 158/ 2022/ఏ2 తేది : 14-12-2022

బహిరంగ వేలము నోటీసు

రేపల్లె పురపాలక సంఘం యాజమాన్యమునకు చెందిన వివిధ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లకు సంబంధించి 25 సంవత్సరముల లీజు కాలపరిమితి పూర్తి అయిన షాపు రూములకు లీజుకిచ్చుటకుగాను పురపాలకసంఘం కార్యాలయము నందు **ది.23-12-2022 తేదీన** శ్రీయుత కమీషనర్ గారిచే గాని/వారి అనుమతి పొందిన వారిచే గాని **2022-2023** సంవత్సరము గజిట్ నోటిఫికేషన్‌లోని షరతుల మేరకు బహిరంగ వేలము నిర్వహించబడును. కావున పాటలో పాల్గొనువారు ఎస్.సి, ఎస్.టి షాపులకు సంబంధించి కుల దృవీకరణ పత్రముతో పాటలో పాల్గొనవలయును. ఇతర వివరములు ఈ కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

కమీషనర్, రేపల్లె పురపాలక సంఘము